# CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY

*(Approved by AICTE, Affiliated To AcharyaNagarjuna University)*

Chalapathi Nagar, LAM, Guntur-522034


## Our Institution is Accredited by NAAC with "A" Grade celebrations in CIET








## Paper clips

# చలపతి ఇంజినీరింగ్ కళాశాలకు నాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపు

గుంటూరు ఎడ్యుకేషన్ : తాడికొండ మండలం లాంలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాలకు నాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపు దక్కినట్టు చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనే

**చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు**

యులు తెలిపారు. అరండల్‌పేటలోని ఓ హోటల్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతనెల 21,22,23 తేదీల్లో కళాశాలను సందర్శించి బోధనా ప్రమాణాలు, వసతులను పరిశీలించిన నాక్ పీర్ కమిటీ రాబోయే ఐదేళ్ల కాలానికి 'ఏ' గ్రేడ్ ప్రకటించిందని వివరించారు. నాక్ కొత్త గ్రేడింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టిన తరువాత ప్రథమంగా గుంటూరు జిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో సీజీపీఏ 3.05 స్కోర్‌ను 4.0 స్కేలుపై 'ఏ' గ్రేడ్ పొందిన ఏకైక ఇంజినీరింగ్ కళాశాల చలపతి అని వివరించారు. ఐఎస్‌వో 9001–2008 గుర్తింపు పొంది, 101 మంది బోధనా సిబ్బందిని కలిగి ఉండి, వారిలో 10 శాతం మంది పీహెచ్‌డీ డిగ్రీ పొందారని చెప్పారు. ప్రారంభించిన అనతి కాలంలోనే తొమ్మిది యూనివర్సిటీ ర్యాంకులను, ఆరు రాష్ట్రస్థాయి పురస్కారాలను కళాశాల పొందినట్టు వివరించారు. నాలెడ్జి పెంపుదల, ఉద్యోగ కల్పనకు బహుళ జాతి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నామని, విద్యార్థుల మనో వికాసానికి యోగా తరగతులు, క్రీడల్లో శిక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతిభ గల విద్యార్థులకు ఏడాదికి రూ.ఐదు లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామని తెలిపారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేష్‌బాబు, కరస్పాండెంట్ వినయ్ కుమార్, నాక్ స్టీరింగ్ కమిటీ సమన్వయకర్త డాక్టర్ కె.కిరణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.




**సమావేశంలో మాట్లాడుతున్న వైవీ ఆంజనేయులు, పక్కన ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, వినయ్ కుమార్**

సాక్షి Thu, 22 December 2016
epaper.sakshi.com//c/15533726

# చలపతి ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలకు నాక్ గుర్తింపు

శంకర్‌విలాస్‌కూడలి(గుంటూరు), న్యూస్‌టుడే: చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలకు నాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపు లభించినట్లు ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు పేర్కొన్నారు. అరండల్‌పేటలోని ఓ హోటల్‌లో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007 సంవత్సరంలో కళాశాలను స్థాపించి బీటెక్, సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలతో ప్రారంభించామన్నారు. అతి తక్కువ కాలంలో ఎంటెక్ కోర్సును కంప్యూటర్ సైన్సు, వి.ఎల్.ఎస్.ఐ, ఎంబెడెడ్ సిస్టమ్సు డిజైన్ విభాగాలతో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు రీసెర్చ్ జర్నల్స్‌లో వందకు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించారన్నారు. పేరెన్నికగన్న 17 సంస్థలతో 17 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. క్రీడలు, యోగా తరగతులు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నామన్నారు. గత నెల 21, 22, 23 తేదీల్లో నాక్ పీర్ కమిటీ కళాశాలను సందర్శించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో తమ కళాశాలకు నాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపును ప్రకటించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి సహకరించిన అధ్యాపకులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్, సమన్వయకర్త డాక్టర్ కె.కిరణ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రమేష్‌బాబు, అధ్యాపకులు డి.వినయ్‌కుమార్, డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ ఎన్.రామారావు తదితరులు పాల్గొన్నారు.



**నాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపు పత్రాలను చూపుతున్న వై.వి.ఆంజనేయులు, కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, అధ్యాపకులు**